Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 140 | Friday : 16.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :140 | శుక్రవారం : 16.05.2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774



## ఇది తెలంగాణ ఆడబిడ్డలకు అత్యంత తీవ్రమైన అవమానం

- కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి
- తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగిస్తారా?
- 'ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి.. వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు.
- భారతీయులను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ చరిత్ర.

## రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు



- 19 ప్రాజెక్టులు.. రూ. 33 వేల కోట్ల పెట్టుబడులు
- నూతన పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి
- ఎస్.ఐ.పి.బి సమావేశంలో సీఎం చంద్రబాబు
- టూరిజం సెక్టార్‌లో హొటళ్లు, రూముల కొరత ఉంది
- పెద్దఎత్తున హొటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది
- 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యం.


**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో కొత్తగా 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్.ఐ.పి.బి సమావేశంలో ఆమోదం తెలిపినట్లు సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 6వ ఎస్ఐపిబి సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకు వచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలు... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలి. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలి. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్ర స్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. తద్వారా ఏ ప్రాజెక్టు ఏ స్థాయిలో ఉంది అనేది తెలుసుకోవచ్చు. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ రావాలి. ఎస్ఐపిబి సమావేశాల్లో - మిగతా3లో



## పీఓకేను అప్పగించకుంటే మరిన్ని యుద్ధాలు

- కేంద్రమంత్రి రాందాస్ అథవాలే
- పీవోకేను భారత్‌లో విలీనం చేయాలని
- ఆపరేషన్ సిందూర్‌తో భారత సైన్యం పాక్‌కు గుణపాఠం చెప్పిందని ప్రశంస
- వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టామని వెల్లడి
- కాశ్మీర్ అంశంలో మూడో వ్యక్తి జోక్యం అనవసరమని స్పష్టీకరణ



## నిద్రపోనివ్వకుండా రహస్యాలు అడిగి: పాక్ చెరలో బీఎస్ఎఫ్ జవాన్‌కు వేధింపులు

- కస్టడీలో ఉండగా బీఎస్ఎఫ్ జవాన్‌ను పాక్ అధికారులు దూషించి, వేధించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి
- వారివద్ద ఉన్నన్ని రోజులు చాలావరకు కళ్లకు గంతలు కట్టే ఉంచారని సమాచారం

## కాల్పుల విరమణ ఎవరు కోరుకున్నారో అందరికీ తెలుసు



- భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్
- భారత్ కేవలం పీవోకే, టెర్రరిజం గురించి మాత్రమే మాట్లాడుతోంది
- సింధూ జలాల నిలిపివేతపై యథాతథ స్థితి కొనసాగుతోంది
- ఉగ్రవాదులకు మౌలిక వసతులు కల్పించే వ్యవస్థను రుపుమాపాలి"

## ఉద్యోగుల బదిలీలకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




- ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేత
- మే 16నుంచి జూన్ 2 వరకు బదిలీలకు ఆర్థిక శాఖ ఆమోదం
- ఒకేచోట ఐదేళ్లు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ
- వివిధ కేటగిరీల వారికి ప్రాధాన్యత, కొన్ని మినహాయింపులు
- విభాగాల వారీగా బదిలీ అర్హతలపై స్పష్టమైన మార్గదర్శకాలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**


రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియకు ఏపీ ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఉద్యోగుల బదిలీలపై గతంలో విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మే 16వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల బదిలీలను చేపట్టేందుకు ఆర్థిక శాఖ అనుమతినిచ్చింది. ఇందుకు అనుగుణంగా, ఆయా ప్రభుత్వ శాఖల్లో బదిలీలకు సంబంధించిన అర్హతలు, ప్రాధాన్యతలపై విధివిధానాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం... ఒకే స్థానంలో ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను కచ్చితంగా బదిలీ చేయాలని ఆదేశాలు వెలువడ్డాయి. అదేవిధంగా, పదోన్నతి పొందిన తర్వాత కూడా ఒకే ప్రాంతంలో ఐదేళ్లుగా కొనసాగుతున్న వారికి సైతం ఈ బదిలీలు వర్తించనున్నాయి. అయితే, ఐదేళ్ల లోపు సర్వీసు ఉన్న ఉద్యోగులు వ్యక్తిగత అభ్యర్థనల మేరకు బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు.

- మిగతా3లో

## టర్కీకి జామియా మిలియా ఇస్లామియా షాక్

- ఆ సంస్థలతో ఒప్పందాల నిలిపివేత
- టర్కీ విద్యా సంస్థలతో ఒప్పందాలు నిలిపివేసిన జామియా మిలియా ఇస్లామియా
- జేఎన్‌యూ బాటలోనే టర్కీపై చర్యలు తీసుకున్న విశ్వవిద్యాలయం
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్‌కు టర్కీ మద్దతే అందుకు కారణం
- దేశవ్యాప్తంగా 'బాయ్‌కాట్ టర్కీ' ప్రచారం... టర్కీ నుంచి దిగుమతుల నిలిపివేత





## దేశ ప్రధానిని పొగిడితే తప్పేంటి?

- కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ శశిథరూర్
- నేను ఒక భారతీయుడిగా మాత్రమే ప్రధాని మోదీని పొగిడాను

## కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు



- బీఆర్ఎస్ నేతలకు గట్టిగా ఇచ్చిపడేసిన మంత్రి సీతక్క
- పతి చిన్న విషయానికీ తెలంగాణ సెంటిమెంటును రుద్దకండి
- హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారు
- "గుళ్లలోకి కాళ్లు కడుక్కొని వెళ్లడం గిరిజన సంప్రదాయం..

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, వరంగల్**

మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్ నాయకులకు పరిపాటిగా మారిందని ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికీ తెలంగాణ సెంటిమెంట్ ను రుద్ది తెలంగాణ - మిగతా3లో



## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ ఏంటి?

- సంచలనంగా ద్రౌపది ముర్ము ప్రశ్నలు!
- రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు నిర్దేశిస్తాయా?.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి?.
- రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా?

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
# చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



### 2ఎఎన్ఎంగా పదోన్నతి పొందిన
# సుమతికి సన్మానం
### రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి చెక్కునత్తం మణి




**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 15:**
కుప్పం మండలం చెక్కునత్తం సచివాలయంలో గ్రేడ్ 3 ఏఎన్ఎంగా విధులు నిర్వహించి గ్రేట్ 2ఎఎన్ఎంగా పదోన్నతి పొందిన సుమతిని సన్మానించి అభినందనలు తెలియచేసిన రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి చెక్కునత్తం మణి స్థానిక నాయకులు కనక రాజు, మునిరత్నం, బీరప్ప, తిమ్మప్ప, రాము, బాలు సచివాలయ సిబ్బంది గ్రాస్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న కుప్పం జాతరకు సీఎం దంపతులు
### ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం..



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే15:**
కుప్పం తిరుపతి గంగమ్మ ఆలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, ఆలయ కమిటీ చైర్మన్ రవిచంద్రబాబు తిరుపతి గంగమ్మ జాతర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాం. వినాయకస్వామి ఉత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించడం జరిగింది. సోమవారం అమ్మవారి అగ్నిగుండం, పుష్పపల్లకి నిర్వహించడం జరుగుతుంది. మంగళవారం శిరస్సు ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహిస్తాం ఆలయంవద్ద అన్నదాన కార్యక్రమం, బుధవారం అమ్మవారి విశ్వరూపదర్శనం, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం, కేవలం 7 నెలలకు ఆలయానికి రూ.21 లక్షలు హుండీ ఆదాయం. గత 5 ఏళ్లలో అమ్మవారికి వచ్చిన విరాళాల వివరాలు ఇవ్వలేదు. ఆలయానికి సంబంధించిన విరాళాల వివరాలు అనేక సార్లు అడిగినా వివరాలు ఇవ్వలేదు. భూదానం కింద రూ.22 లక్షలు ఆలయానికి విరాళం వచ్చిందని తెలియజేశారు.

### పిఇఎస్ వైద్య కళాశాలలో
# వార్షిక క్రీడలు,సాంస్కృతిక ఉత్సవం
### సింధూర్25 ప్రారంభోత్సవం వేడుకలు






**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే15:**
పిఇఎస్ వైద్య కళాశాల (పిఇఎస్ ఐఎంఎస్ ఆర్), కుప్పం వారి వార్షిక క్రీడలు, సాంస్కృతిక ఉత్సవం "సింధూర్ 25" ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని 15 మే 2025 (గురువారం) సాయంత్రం కళాశాల క్రికెట్ మైదానంలో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించ బడింది. ఈ ఉత్సవాన్ని కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డా.హెచ్.ఆర్.కృష్ణ రావు ఘనంగా ప్రారంభించారు. ఇందులో శాఖాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. Fusion of Tradition, Spark of Celebration అనే థీమ్ ఆధారంగా, ఈ ఉత్సవం మే మరియు జూన్ 2025లో వివిధ క్రీడా మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో కొనసాగుతుంది. ఇది విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే వేదికగా, ఏకత్వం, నాయకత్వం మరియు సృజనాత్మకతను అభివృద్ధి చేయడంలో దోహదపడుతుంది అని కళాశాల డీన్ మరియు ప్రిన్సిపాల్ డా. హెచ్. ఆర్. కృష్ణరావు తెలిపారు.

# శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబకు విరాళం
### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే15:**
కుప్పం పట్టణంలో వెలసిన శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ దేవాలయ భూదానం కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు 25 వేల రూపాయలను విరాళాన్ని ఇచ్చారు. ఈ మొత్తాన్ని ఆయన దేవాలయ ఆవరణలో కమిటీ అధ్యక్షులు బిఎంకె రవిచంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రజలను రక్షిస్తూ, భక్తుల పాలిట కొంగు బంగారంలా వెలసిన అమ్మవారి జాతర సందర్భంగా భక్తాదుల సౌకర్యార్థం ఆలయ కమిటీ కొంత భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం తన వంతు బాధ్యతగా 25 వేల రూపాయలను అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ భూదానం కార్యక్రమానికి సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్, మంజునాథ్, స్థానిక టిడిపి నాయకులు గోపినాథ్, మణిగోపాల్, కదిరిప్ప, బాలాజీ, బిజెపి ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అప్రకటిత విద్యుత్ కోతలను నివారించండి
### తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 15:**
శ్రీకాళహస్తి మండలంలోని పలు గ్రామాల రైతులకు వ్యవసాయానికి అందించాల్సిన 7 గంటల విద్యుత్ సరఫరాలో అప్రకటిత విద్యుత్ కోతలు తరచు సంభవిస్తున్నాయి, ఈ కోతల వలన రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనులకు నీటిపారుదల అత్యవ సరం, కరెంటు కోతల కారణంగా నీటి పారుదలకి అంతరాయం ఏర్పడి, పంటలు ఎండిపోయి రైతులకు తీరని నష్టం వాటిల్లుతోంది. మోటార్లు కూడా ఈ హఠాత్ కోతల వల్ల దెబ్బతింటున్నాయి, దీని వల్ల రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో పంటలకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది, ఈ సమయంలో కరెంటు కోతలు రైతులకు మరింత కష్టాలను తెచ్చిపెడుతున్నాయి, అంతేకాకుండా ఈ అనిశ్చిత విద్యుత్ సరఫరా వల్ల రైతులు తమ వ్యవసాయ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో,ఎప్పుడు పోతుం దో, తెలియక రైతులు ఆందోళన చెందు తున్నారు ఈ ఆప్రకటిత విద్యుత్ కోతల సమస్యను సత్వరమే పరిష్కరించి రైతులకు నిరంతరాయంగా ఏడు గంటల విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల యువత అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సారది, జోసఫ్, చరణ్, తరుణ్, షాన్ మైఖేల్, మాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ఐఐటీ ఫేజ్-2కు రూ. 2313 కోట్ల బడ్జెట్
### మరో 30 ఏళ్లలో 15 వేల సీట్లు డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 15:**
శ్రీకాళహస్తి రానున్నరోజుల్లో తిరుపతి ఐఐటీ మరిన్ని నూతనావిష్కరణలకు కేంద్ర బిందువు కానుందని ఆ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. పరిశ్రమలు-విద్యా సంస్థల మధ్య అను సంధానం పెంచేందుకు, విద్యార్థులు మెరుగైన పరిశోధనలు చేసేందుకు వీలుగా అత్యాధునిక రీసెర్చ్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఏర్పేడులో ఉన్న తిరుపతి ఐఐటీలో డైరెక్టర్ సత్యనారాయణ గురువారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీలను మౌళిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఇందులో భాగంగా ఐదు నూతన ఐఐటీలకు బడ్జెట్లో సుమారు రూ. 13 వేల కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. తిరుపతి ఐఐటికి రెండో దశ నిర్మాణ పనులకు గాను నాలుగేళ్ల పరిమితికి 2025-29 రూ.2313 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో దశ ఐఐటి నిర్మాణ పనులు పూర్తయితే ఇప్పుడున్న 1200 సీట్లకు అదనంగా మరో 1300 మంది విద్యార్థులకు ఇక్కడ చదువుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. అంతిమంగా మరో 30 ఏళ్లలో 15 వేల మంది విద్యార్థులు ఒకేసారి ఐఐటి కోర్సులు పూర్తిచేసేలా వసతులు కల్పించనున్నామని స్పష్టం చేశారు. ఐఐటీలో ప్రస్తుతం 317 మంది పీహెచ్డీ విద్యార్థులు ఉండగా ఆ సంఖ్య 600కు పెరిగే అవకాశం ఉన్నట్లు చెప్పారు. పరిశ్రమలు-విద్యా సంస్థల మధ్య అను సంధానం పెంచి జాతికవసరమైన పరిశోధనలు చేసేందుకు ఐఐటికి చెందిన 19 ఎకరాల్లో ఇన్నోవేషన్ పార్క్,అత్యాధు నిక మేకర్స్ ల్యాబోరేటరినీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐసర్ సంస్థ కూడా ఇందులో భాగస్వామ్యం వహిస్తుందని చెప్పారు. కియా మోటార్స్‌తో రూ. 35 కోట్ల ఒప్పందం, రతన్ టాటా ఇన్నో వేషన్ కేంద్రం ఇందులో కీలకమైనవని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 230 జాతీయ మిషన్ కార్యక్రమాల్లో తిరుపతి ఐఐటీ భాగస్వామ్యం వహిస్తోందని వివరించారు. పల్లె నుంచి పట్టణం దాకా శాస్త్ర, సాంకేతిక రంగ ఫలాలు అందేందుకవసరమైన అన్ని కార్యక్రమాలను తిరుపతి ఐఐటి చేపడుతుందని డాక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు శశిధర్ గుమ్మా, అనిల్ కుమార్,మురళీ కృష్ణ పాల్గొన్నారు.

### పిఇఎస్ ఆసుపత్రిలో
# సీనియర్ న్యూరో సర్జన్, యోగ, న్యూరో సైన్స్
### వైద్య విభాగాధిపతి నియామకం



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే15:**
కుప్పం పిఇఎస్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, యోగ, న్యూరో సైన్స్ విభాగాధిపతిగా డా"వినయ్‌కుమార్ కాకు నియమితులైనట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది. డా"వినయ్ కుమార్ బెంగళూరులో గల ప్రఖ్యాత న్యూరో సైన్స్ ఇన్స్ ట్యూషన్ నిమ్ హాన్స్ నందు విశిష్ట పూర్వ విద్యార్థి అయిన ఇతను భారత ప్రభుత్వం నుండి సిల్వర్ జూబ్లీ అవార్డును అందుకొన్నారు, ఇతను మెదడు, వెన్నెముక, న్యూరో ఆంకాలజి, పీడీయాట్రిక్ న్యూరో సర్జరీ, ఎండోస్కో పీ న్యూరోసర్జరీ, స్టీరియో టాక్టిక్ రేడియో సర్జరీ, పంక్షనల్ న్యూరో సర్జరీలలో నిపుణుడైన ఇతను సుమారు 3000లకు పైగా శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు అలాగే ప్రపంచ పెడరేషన్ అఫ్ న్యూరోసర్జికల్ సొసైటిస్(డబ్ల్యూఎఫ్ఎన్ఎస్) గుర్తింపు పొందినట్లు తెలియజేసారు. న్యూరో సైన్స్, వెన్నెముక,మెదడు శస్త్రచికిత్స, యోగలో విశేష ప్రతిభగలిగిన న్యూరోసర్జరీ విభాగాధిపతిగా నియమితులవడం ఎంతో స్వంతోషకరమైన విషయమని ఇతని యొక్క వైద్య సేవలు పిఇస్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అతితక్కువ ఖర్చుతో పొందవచ్చునని తెలియజేసారు. నరములు, వెన్నెముక సంబంధిత ఇబ్బందులతో బాధపడువారు వ్యయ ప్రయాసలతో సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పిఇఎస్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందవచ్చునని మెడికల్ సూపరింటెండెంట్ డా" సుబ్రమణ్య కె,తెలియజేసారు.

# 17న ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం


**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే15:**
**చౌడేపల్లి ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తాసిల్దార్ హనుమంతు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చౌడేపల్లి మండలం స్థానిక పరిపాలన భవనంలో కార్యక్ర మాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీలు అందరూ కలిసి వచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.**

# శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి ఊరేగింపు
### కొత్తపేటకు వచ్చుటకు అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే15:**
మన కుప్పం గ్రామదేవత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ అమ్మవారిని అమ్మవారి జాతర సందర్భంగా అమ్మవారి శిరస్సు ఊరేగింపును పురస్కరించుకొని అమ్మవారి దేవాలయం నుండి కొత్తపేట వచ్చుటకు 101 రైల్వే గేటు అడ్డంకి ఉన్నందున అమ్మవారి ఊరేగింపు రైల్వే గేటు పైగా కొత్తపేట వెళ్ళుటకు అనుమతించాలని కోరుతూ సౌత్ వెస్టన్ రైల్వే బెంగళూరు డివిజన్ బంగారుపేట సెక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మహబూబ్ బాషాని కలిసి సాయిమాత సేవ ట్రస్టు జగదీష్‌బాబు మరియు కూటమి ప్రభుత్వంతరఫున వినతిపత్రం అందజేయడం జరిగింది. ముఖ్యంగా దక్షిణ భారతదేశ కూడలి అయిన కుప్పం ప్రాంతంలో నెలకొన్న శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ అమ్మవారిని సందర్శించేందుకు వేల సంఖ్యలో భక్తులువస్తుందన్న కుప్పం పట్టణంలోని అన్నిప్రాంతాల వారికి అమ్మ వారి ఊరేగింపు వచ్చే విధంగా కొత్తపేటకు అమ్మవారి ఊరేగింపు అనుమతించాలని కోరుతూ రైల్వేఅధికారులను కోరడమైనది. దీనిపై రైల్వే అధికారుల స్పందిస్తూ ప్రతి సంవత్సరం జరిగే విధంగానే అమ్మ వారిని కొత్తపేటకు ఊరేగింపు గాను రైల్వే పరంగా సడలింపులు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు.ఈనెల 21వ తేదీ మంగళవారం రాత్రి దేవాలయం నుండి కొత్తపేటకు అదేవిధంగా ఊరేగింపు అనంతరం కొత్తపేట నుండి దేవాలయం ఆర్ పేటకు అమ్మవారిని 101 రైల్వే గేటుపైన ఊరేగింపుగా తీసుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసిందిగా రైల్వే శాఖను కోరడమైనది. ఈ కార్యక్రమంలో కర్పూ రం బాబు, రైల్వే అధికారులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాబ జాతర సందర్భంగా
### కుప్పం రైల్వే స్టేషన్లో 10 రైళ్లు నిలుపుదలకు
# రైల్వే అధికారులు అంగీకారం



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే15:**
దక్షిణ భారతదేశ ముఖ్యకూడలి అయిన కుప్పంలో అత్యంత వైభవంగా జరుగు శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి జాతరను పురస్కరించుకుని ఈనెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు దాదాపు వారం రోజులపాటు కుప్పం రైల్వే స్టేషన్లో దాదాపు 9 నుండి 10 ట్రైన్లు నిలుపుదల చేయనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించడంపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్విని వైష్ణవ్‌కి, రైల్వేశాఖ మంత్రి సోమన్నకి, దక్షిణ పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ ముకుల్ శరన్ మాతూర్‌కి, దక్షణ పశ్చిమ రైల్వే బెంగళూ రు డివిజనల్ రైల్వే మేనేజర్ అశుతోష్ కుమార్ సింగ్‌కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి మండలి విప్ కంచర్ల శ్రీకాంత్‌కి, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నంకి సాయి మాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు కుప్పం ప్రజల తరఫున, తిరుపతి గంగమాంబ అమ్మవారి భక్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అమ్మవారి భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించాలని తెలియజేశారు.

# దశన్నకు తెలుగు తమ్ముళ్ళ శుభాకాంక్షలు
### బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 15:**
శ్రీకాళహస్తి ఎన్నో కష్టనష్టాలకు ఎదురొడ్డి నిలబడి, గత వైసిపి అరాచకాలకు వ్యతిరేకంగా నిబద్ధతతో పోరాడిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు దశన్నకు తెలుగు తమ్ముళ్ళు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతీ ఒక్క కార్యకర్తను తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి, అందరినీ సమన్వయ పరచే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక పూసల వీధి కూడలిలో అతని చేతుల మీదుగా కేక్‌కట్ చేయించి, దుశ్శాలువాతో తెలుగు తమ్ముళ్ళు ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో ప్రతీ ఒక్కరూ సమన్వయంతో ముందుకు వెళ్ళి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డివారి గురవారెడ్డి, మిన్నల్‌రవి, గాలిమురళి నాయుడు, గుర్రప్పశెట్టి, లక్కమనేని మధుబాబు, డా.నివేదిత మోరె, డా.యం.ఉమేష్ రావు, కాసరం రమేష్, పేట బాలాజీ రెడ్డి, డి.వి.నారాయణ, వజ్రం కిషోర్, మునిరాజా యాదవ్, అద్దంకి కిట్టు, కోట చంద్రశేఖర్, భాస్కర్, సయ్యద్ చాంద్ బాషా, మహబూబ్ బాషా, కన్నావరం హరిబాబు, లక్ష్మణ్, మణికంఠ, వెంకటేశ్వర్లు, వెంకటేష్, భగత్, సంజాకుల మురళీకృష్ణ, రియాజ్, జమీర్, ప్రభాకర్, రాకేష్, రమేష్, సులేమాన్, కన్నయ్యా, చలపతి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దశరథాచారి జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 15:**
శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పార్టీకి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. పలువురు టీడీపీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

-మొదటిపేజీ తరువాయి

కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు... ఇప్పటికే ఆమోదం తెలిపి ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రోగ్రెస్ వివరించాలి' అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై సిఎం చంద్రబాబు మాట్లాడుతూ టూరిజం సెక్టార్‌లో హెూటళ్లు, రూముల కొరత ఉంది. పెద్దఎత్తున హెూటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యం. హెూటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. కారవాన్స్‌కు సంబంధించి పాలసీని కూడా సిద్దం చేసి అమల్లోకి తేవడం ద్వారా కొత్త పర్యాటకులకు కొత్త అనుభూతి కలుగుతుంది. తద్వారా పర్యాటక ఆదాయం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా దేవాలయాలకు వచ్చే వారికి మంచి వసతి అనేది చాలా ముఖ్యం. కుటుంబాలతో వచ్చే వారు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలి అనుకుంటారు. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యం పెంచే చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. అదే విధంగా గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్వహిస్తున్న హారతుల కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక శోభ పెంచేలా చేపట్టాలి' అని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామికరంగంపై మాట్లాడుతూ... 'వ్యవసాయ వ్యర్థాలను కొన్ని చోట్ల తగలబెడుతున్నారు... దీన్ని నివారించాల్సి ఉంది. చిన్నచిన్న ప్లాంట్ల ద్వారా అగ్రికల్చర్ వేస్ట్‌ను సర్క్యులర్ ఎకానమీగా మార్చాలి. అగ్రికల్చర్ వేస్ట్‌ను సద్వినియోగం చేసుకునే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి' అని సిఎం సూచించారు. 6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

**ప్రాజెక్టులు ఇలా..**

ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్ లో డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా – రూ. 1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా – రూ. 1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు, పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా – రూ. 1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు, బ్లూ



జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ. 2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు,
జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా – రూ. 2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

**టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్..**

రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా – రూ. 228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు, మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా – రూ. 482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు, ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా – రూ. 1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు.

ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్.. వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా – రూ. 1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు, అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా – రూ. 5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు.

**ఎనర్జీ డిపార్ట్‌మెంట్..**

నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా – రూ. 150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు,
దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ. 2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు, ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా – రూ. 3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు, బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు – రూ. 9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు.

**టూరిజం డిపార్ట్‌మెంట్..**

బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి – రూ. 150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు, ప్రవంతి హెూటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి – రూ. 327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు,
వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం – రూ. 899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు.

ఐటీ డిపార్ట్‌మెంట్..

డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా – రూ. 2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు, సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా – రూ. 1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.

# గిగ్ వర్క్స్ కోసం చట్టం సిద్ధం

**హైదరాబాద్ :** గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ కోసం ప్రత్యేక బిల్లును తీసుకొస్తున్నట్లు ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ముసాయిదా బిల్లును విడుదల చేసి, దానిపై అభ్యంతరాలు తీసుకుంటోంది.వీటి ఆధారంగా తుది బిల్లును తయారు చేసి అమల్లోకి తీసుకువస్తామని చెబుతోంది ప్రభుత్వం.అయితే, తాము ఆశించిన మేరకు బిల్లు తీసుకురాలేదంటున్నారు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు.2022 జూన్‌లో నీతి ఆయోగ్ విడుదల చేసిన నివేదిక ప్రకారం... 2020-21 నాటికే భారత్‌లో 77లక్షల మంది గిగ్ రంగంలో ఉపాధి పొందుతున్నట్లుగా గుర్తించారు. ప్రస్తుతం ఈ సంఖ్య ఇంకా ఎక్కువ ఉండవచ్చని అంచనా.దేశ శ్రామిక రంగంలో గిగ్ వర్కర్స్ వాటా 1.5 శాతంగా ఉందని నీతి ఆయోగ్ తన నివేదికలో పేర్కొంది.2029-30 నాటికి గిగ్ వర్కర్లు సుమారు 2.35 కోట్లకు చేరుతారని, శ్రామిక రంగంలో వీరి వాటా 6.7శాతానికి చేరుకుంటుందని అంచనా.గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్‌కు సామాజిక భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది నీతి ఆయోగ్.తెలంగాణలో 4.20 లక్షల మంది గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ ఉన్నారని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ బీబీసీతో చెప్పారు.స్విగ్గీ, జొమాటో, ర్యాపిడో, ఓలా లాంటి యాప్ బేస్డ్ ట్యాక్సీ డ్రైవర్స్ లేదా మోటార్ సైకిల్ రైడర్స్, డెలివరీ ఏజెంట్స్‌తో పాటు గిగ్ అండ్ మార్కెట్ ప్లాట్‌ఫాంలలో పనిచేసే ఫ్రీలాన్స్ లేదా పార్ట్ టైం వర్కర్లందరూ గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ కిందకు వస్తారు.తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్స్ (రిజిస్ట్రేషన్, సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్) యాక్ట్,2025 పేరుతో ముసాయిదా బిల్లు ఉంది.ప్రస్తుతం ఈ ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు తీసుకుంటోంది తెలంగాణ కార్మిక శాఖ.ప్రత్యేకంగా తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది చట్టం వర్తించే తేదీ నుంచి అందుబాటులోకి వస్తుంది.బోర్డు ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంటుంది.బోర్డులో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ఎక్స్-అఫీషియో ఛైర్‌పర్సన్‌గా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కార్యదర్శిగా ఉంటారు.కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు, రాష్ట్ర కార్మిక శాఖ, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, రవాణా శాఖ పిన్సిపల్ సెక్రటరీ, కార్మిక శాఖ కమిషనర్ ఎక్స్-అఫీషియో సభ్యులుగా ఉంటారు.గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ తరఫున నలుగురు సభ్యులు (ఒక మహిళ),అగ్రిగేటర్స్ నుంచి నలుగురు సభ్యులు (ఒక మహిళ), పౌర సమాజం నుంచి ఇద్దరు ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.వీరిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. డాటా కలెక్షన్, ఐటీ సిస్టమ్స్ పరంగా సాంకేతిక నిపుణుడు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఉంటారు. వీరి పదవీకాలం మూడేళ్లు ఉంటుంది.గిగ్ వర్కర్లుగా పనిచేసే వ్యక్తులు రాష్ట్ర ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకుంటే ప్రతి కార్మికుడికీ ఓ యూనిక్ ఐడీ ఇస్తారు.అగ్రిగేటర్స్ లేదా ఫ్లాట్‌ఫాంలు ఈ చట్టం అమల్లోకి వచ్చిన 45 రోజులలోగా వెల్ఫేర్ బోర్డులో తమ సంస్థలు లేదా కంపెనీలను రిజిస్టర్ చేసుకోవాలి.ఆయా సంస్థలు వర్కర్స్ విషయంలో మతం, జాతి, కులం, లింగం పుట్టిన స్థలం, వైకల్యం ఆధారంగా ఎలాంటి వివక్ష చూపించకూడదు.ఎవరైనా వర్కర్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలంటే ఏడు రోజుల ముందుగా రాతపూర్వక నోటీసు ఇవ్వాలి.కానీ, వినియోగదారుడు (కస్టమర్)కి హాని జరిగిందని గుర్తిసే వెంటనే తొలగించే
అధికారం ఆయా సంస్థలకు ఉంటుంది.వర్కర్స్‌కు ఇచ్చే వేతనాల్లో కోత పెడితే, వాటిని వారికి చేసే పేమెంట్స్ ఇన్‌వాయిస్‌లో చూపించాలి.గిగ్ వర్కర్స్ చేసే ఫిర్యాదులు లేదా సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని ప్రతి ఫ్లాట్‌ఫాం నియమించుకోవాలి. సదరు వ్యక్తి వివరాలు వర్కర్‌కు తెలిసేలా ఫ్లాట్‌ఫాం అప్లికేషన్‌లో ఉండాలి.రాష్ట్ర ప్రభుత్వం గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం వర్కర్స్ కోసం ప్రత్యేక నిధి (తెలంగాణ గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం వర్కర్స్ సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ ఫండ్) ఏర్పాటు చేయనుంది.నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూపంలో ఇవ్వడంతోపాటు సంస్థలు, గిగ్ వర్కర్స్ ఇచ్చే మొత్తాన్ని ఫండ్‌లో జమచేస్తారు.తెలంగాణ గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ ఫీజును అగ్రిగేటర్స్ లేదా ఫ్లాట్‌ఫామ్స్ నుంచి వసూలు చేస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది.గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం వర్కర్లకు చెల్లింపుల్లో ఒకశాతం తక్కువ కాకుండా, రెండు శాతానికి మించకుండా ఫీజు ఉంటుంది.
'సంస్థల తరఫున జరిగే లావాదేవీలన్నీ వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ (డబ్ల్యూఎఫ్ఎఫ్వీఎస్) తో మ్యాప్ చేసి ఉంటుంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం, బోర్డు పర్యవేక్షిస్తుంది" అని బిల్లులో ప్రతిపాదించింది తెలంగాణ ప్రభుత్వం.'సంస్థలు వెల్ఫేర్ ఫండ్ ఫీజు చెల్లించని పక్షంలో ఏడాది జైలు లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించే వీలుంటుంది. ఆయా సంస్థలు సమాచారం, స్టేట్‌మెంట్, రిపోర్టులు ఇచ్చేందుకు నిరాకరిస్తే, రూ. 50 వేల వరకు జరిమానా విధించే వీలుంటుంది" అని ప్రభుత్వం చెబుతోంది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ కోసం ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేస్తానని చెబుతున్నప్పటికీ,అది ఎంత అనేది చట్టంలో ప్రస్తావించలేదని చెబుతున్నారు గిగ్ వర్కర్లు."కనీస వేతనాలు, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత హక్కులు చట్టంలో పెట్టాలి. వీటిని నిబంధనలకే పరిమితం చేయకూడదు" అని బీబీసీతో చెప్పారు సలావుద్దీన్.అయితే, అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల పాలసీని తీసుకువస్తున్నామని, మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామని ఆయన చెప్పారు.గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ నుంచి వచ్చే విజ్ఞప్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమిస్తుందని బిల్లులో ప్రభుత్వం ప్రతిపాదించింది.
మరోవైపు, "ప్రభుత్వం ప్రతిపాదించిన బోర్డులో వర్కర్స్, ప్లాట్ ఫాంలు, ప్రభుత్వం నుంచి సమాన ప్రాతినిధ్యం ఉండాలి. బోర్డ్ కేవలం సలహాలివ్వడానికే పరిమితం కాకుండా జరిమానాలు విధించడం, కంపెనీలపై పర్యవేక్షణ, విచారణ నిర్వహించే అధికారం ఉండాలి" అని సలావుద్దీన్ సూచించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 నవంబరులో గిగ్ అండ్ ప్లాట్ ఫాం వర్కర్లతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకువస్తామని అప్పట్లో ఆయన హామీ ఇచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబరులో సీఎం రేవంత్ రెడ్డి.. గిగ్ వర్కర్లతో సమావేశయ్యారు."రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలోనూ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తాం" అని చెప్పారు.ఇందులో భాగంగా తెలంగాణలో ప్రత్యేక చట్టం తీసుకువచ్చేందుకు ముసాయిదా బిల్లును తెలంగాణ ప్రభుత్వం జారీ చేసింది. ఇప్పటికే దేశంలో రాజస్థాన్, కర్ణాటకలో గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల సంక్షేమానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకువచ్చాయి.బీమా సదుపాయం కల్పించడంతో పాటు ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వంటివి కల్పించాలని కోరారు. ప్రస్తుతం ముసాయిదా బిల్లు విడుదల చేసిన నేపథ్యంలో అభ్యంతరాల స్వీకరణకు ప్రభుత్వం ఏప్రిల్ 29 నుంచి మూడు వారాల గడువు ఇచ్చింది."ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలను మెయిల్ చేయవచ్చు లేదా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోనని కార్మికశాఖ భవన్‌లో రాతపూర్వకంగా ఇవ్వచ్చు"

## పల్లెలకు హెచ్ ఎఎం విధానంలో కొత్త రోడ్లు

**కరీంనగర్ :** సిరిసిల్ల జిల్లాలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో 136.2 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించేలా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో రహదారులను నిర్మిస్తారు. దీంతో ఆయా కేంద్రాల నుంచి నిర్మించే రహదారుల వల్ల పల్లెల రూపు రేఖలు మారనున్నాయి. ఏ ఏ ప్రాంతాల్లో ఈ కొత్త రహదారులను అభివృద్ధి చేయనున్నారో ఇక్కడ తెలుసుకోండి.సిరిసిల్ల జిల్లాలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా.. వివిధ మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో రహదారులను నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బోయినపల్లి మండలం శాబాష్‌పల్లి నుండి నమిలికొండ వరకు 17.3 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ఈ ప్రాంతంలోని గ్రామాల మధ్య అనుసంధానతను మెరుగుపరుస్తుంది. తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల కూడలి నుండి ఇల్లంతకుంట వరకు 16.0 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. దీని వలన స్థానిక వాణిజ్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి.సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారిలో మాచారెడ్డి నుండి ముస్తాబాద్ వరకు 38.8 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇది ప్రాంతీయ రవాణాకు ఎంతో కీలకం కానుంది. సిరిసిల్ల-ముస్తాబాద్ రహదారిలో నామాపూర్, వెంకటాపూర్, మరియు అవునూరు మీదుగా 12.4 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది ఈ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందిస్తుంది.వేములవాడ -కోరుట్ల మధ్య 26 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది రెండు పట్టణాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు 10.6 కిలోమీటర్ల రహదారిని అభివృద్ధి చేయనున్నారు.. ఇది ఈ ప్రాంతంలోని రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

## ఉద్యోగుల బదిలీలకు
# ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగులకు బదిలీల నుంచి మినహాయింపు లేదా ప్రాధాన్యత ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది (2026) మే 31వ తేదీలోగా పదవీ విరమణ చేయనున్న ఉద్యోగులకు ఈ సాధారణ బదిలీల నుంచి మినహాయింపు లభిస్తుంది. దృష్టి లోపం కలిగిన (అంధులైన) ఉద్యోగులు కోరుకుంటే, వారి బదిలీలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మానసిక వికాస సమస్యలున్న పిల్లల తల్లిదండ్రులైన ఉద్యోగులకు, వారి విజ్ఞప్తి మేరకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు.
అంతేకాకుండా, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు, వారు కోరిన పక్షంలో బదిలీల్లో ప్రాధాన్యత దక్కుతుంది. వైద్యపరమైన కారణాలతో బదిలీ కోరే ఉద్యోగుల అభ్యర్థనలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. వితంతువులైన ఉద్యోగినులు వారి వినతి మేరకు బదిలీల్లో ప్రాధాన్యం పొందుతారు. భార్యాభర్తలైన ఉద్యోగులు (స్పౌజ్ కేసులు) ఒకేచోట లేదా సమీప ప్రాంతాల్లో పనిచేసేలా వారి బదిలీలకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది..

## 'ఇది తెలంగాణ ఆడబిడ్డలకు అత్యంత తీవ్రమైన అవమానం'

హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా హైదరాబాద్ కు వచ్చిన విదేశీ వనితలకు తెలంగాణ ఆడబిడ్డల చేత కాళ్లు కడిగించడాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఈ విషయంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని, మన ఆడబిడ్డల అభిమానాన్ని తాకట్టుపెట్టారంటూ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆడపడుచులతో విదేశీ వనితల కాళ్లు కడిగిస్తారా? అంటూ ప్రశ్నించారు కిషన్‌రెడ్డి. ఈ మేరకు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు కిషన్‌రెడ్డి. 'ప్రపంచదేశాల ముందు తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంచాల్సింది పోయి.. వారి ముందు మన ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టేట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు. 72వ మిస్‌వరల్డ్ పోటీల్లో భాగంగా.. కల్చరల్, స్పిరిచువల్ టూర్‌లో పాల్గొనేందుకు.. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ అయిన రామప్ప దేవాలయానికి ప్రపంచ అందగత్తెలు వచ్చిన సందర్భంలో.. విదేశీ వనితల కాళ్లను తెలంగాణ మహిళలతో, దళిత, గిరిజన యువతులతో కడిగించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహంకారానికి నిదర్శనం. మహిళా సాధికారతకు, మహిళల ధైర్యసాహసాలకు ప్రతీక అయిన రాణి రుద్రమదేవి ఏలిన గడ్డపై, చారిత్రక రామప్ప ఆలయ ప్రాంగణంలో తెలంగాణ మహిళలను అవమానించడం దురదృష్టకరం. సమ్మక్క, సారలమ్మ పుట్టిన గడ్డపై మహిళలకు అత్యంత తీవ్రమైన అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ సంస్కృతి. భారతీయులను విదేశీయుల ముందు మోకరిల్లేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ చరిత్ర. ఢిల్లీలోని ఆ కాంగ్రెస్ పార్టీ పెద్దలను సంతృప్తి పరిచేందుకే రాహుల్ గాంధీ.. భారతీయ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాళ్లు కడిగించారు. 'అతిథి దేవో భవ' మన విధానం.. కానీ అతిథిని గౌరవించే క్రమంలో మన మహిళల ఆత్మగౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించడం క్షమార్హం కాదు. విదేశీ అందగత్తెలముందు మన గౌరవాన్ని పెంచేలా వ్యవహరించి ఉంటే బాగుండేది. కానీ మన గౌరవాన్ని దిగజార్చింది. ప్రజల గౌరవాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత కానీ.. దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడాన్ని తెలంగాణ బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఏమాత్రం సమర్థనీయం కాదు. ఇందుకుగానూ.. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటుగా రేవంత్ రెడ్డి.. భారతీయ మహిళలకు, తెలంగాణ మహిళా సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు..

-మొదటిపేజీ తరువాయి

ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు.

**నిప్పులు పోసుకున్నారు..**

ఈ సందర్భంగా బుధవారం నాడు మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వరంగల్ వెయ్యి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్లు వేశారు. ఇవాంక ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకుని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి, సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసని బీఆర్ఎస్ నేతలకు మంత్రి సీతక్క చురకలు అంటించారు.

**దురహంకారం కాదా?..**

"గుళ్లలోకి కాళ్లు కడుక్కొని వెళ్లడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి సుందరీమణుల కాళ్లకు నీళ్లు పోసింది. దాన్ని పట్టుకుని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్లు కడిగితే అందరి కాళ్లూ కడిగించాలి కదా?. ఇలాంటి విషయాలను ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా?. ఎమ్మెల్సీ కవిత తన కాళ్ల దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టుకోవడం, కలెక్టర్లతో కేసీఆర్ కాళ్లు మొక్కించుకోవడం దురహంకారం కాదా?. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టింది. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..?" అంటూ సీతక్క నిప్పులు చెరిగారు.

**అబద్దాలకు అంబాసిడర్‌గా**

ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటుందని సూచించారు. అబద్దాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు

## శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులుకి
# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జనసేనపార్టీ నాయకులు



**వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే15:** సత్యవేడు నియోజకవర్గ జనసేన నాయకులు గురువారం రోజుపుట్టిన రోజు జరుపుకుంటున్న తిరుపతి నియోజకవర్గ శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు తన నివాసం నందు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు నూతనంగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హస్త కళా చైర్మన్ డా " పసుపులేటి హరిప్రసాద్‌ని కూడా తన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి కిరణ్ రాయల్‌ని కూడా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు, జనసేన నాయకులు పసుపులేటి విజయ్ కుమార్, బాలరాయల్, రెడ్డి శేఖర్, రూప్ కుమార్, రమేష్, తదితరాలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి
# సంక్షేమ ఫలాలు అందించండి.



**బుచ్చినాయుడు కండ్రిగ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే15:**
ఇంటి పట్టాలు, ఇల్లు, పెన్షన్, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఫ్రీ బస్సులబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించండి. బుచ్చినాయుడు కండ్రిగ మండల మీట్‌లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టించాలని అధికారులు, ప్రజాప్రతి నిధులు, కూటమి పార్టీల నేతలకుఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. గురువారం బుచ్చినాయుడు కండ్రిగ ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సాదారణ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ఈ ఏడాది జూన్ నాటికి అర్హులైన లబ్దిదారు లకు కొత్తగా ఒక లక్షపై చిలుకు పెన్షన్లు, ఇంటి పట్టాలు,గృహ నిర్మాణం,ఉచిత గ్యాస్ సిలిండర్, కుటుంబం లో ఉండే అందరు విద్యార్థులకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళల కు ఉచిత బస్సు వంటి పథకాలు అమలు చేయనుందన్నారు.ఈ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అదే విధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని ఎమ్మెల్యే ఆదిమూలం అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు సహకరించిఎక్కు వ మందికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న గ్రామీణ సీసీ రోడ్లు, గోకులం షెడ్డు, పశువుల తొట్టెతో పాటు, స్మశానాలు అభి వృద్ధి,ఇతర పర్యాటక అభివృద్ధి,ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం, వంతెనలు నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ఉవ్వెత్తున చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల వెంటబడి పనులు మంజూరు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని, మంజూరైన పనులు త్వరితగతిన ప్రారంభించి,పూర్తి చేసే భాధ్యత మీరు చూసుకోవాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, కూటమి పార్టీల నేతలకు ఎమ్మెల్యే సూచించారు. తద్వారా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని, ప్రజలకు అంకిత భావంతో సేవ చేస్తామని ఎమ్మెల్యే పిలు పునిచ్చారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదిక ను అధికారులు మండల సమావేశంలో చదివి వినిపించారు. శాఖలవారీ సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేశారు. ఈకార్యక్రమంలో అన్నీ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటస్వామికి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే15:**
వెదురుకుప్పం మండలం తెట్టి గుండ్లపల్లిలో గురుసాల వెంకటస్వామి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తిరుపతి నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు నాయుడు, టిడిపి నేత నిధి, నాయకులు నరసింహ యాదవ్, గుండయ్య, బీగాల రమేష్, చిట్టి రెడ్డి, మోహన్ యాదవ్, హేమ నాయుడు, వాసు నాయుడు, మరకాలకుప్పం సుధాకర్, అయ్యప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా దిగి వచ్చిన పసిడి..
# అదే బాటలో వెండి

భారతీయులకు బంగారం కొనుగోలు చేయడం భలే ఇష్టం. ఈ ఇష్టంతోనే ఎటువంటి సందర్భం వచ్చినా సరే వెంటనే బంగారం నగలు కొనుగోలు చేయడనికి ఆసక్తిని చూపిస్తారు. అందుకనే ప్రతి సంవత్సరం టన్నులకు టన్నుల బంగారం మన దేశం దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. అయితే అంతర్జాతీయ మార్కెట్ లో పరిస్థితి ఆధారంగా దేశీయంగా కూడా పసిడి వెండి ధరలపై ప్రభావం చూపిస్తాయి. పసిడి , వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. భారతీయులు బంగారం నగలను ఓ స్టేటస్ సింబల్ గా మాత్రమే కాదు ఎప్పుడైనా అనుకోని విధంగా ఆర్థిక ఇబ్బందులు కలిగే అప్పుడు బంగారం ఆదుకుంటుందని .. ఆర్థిక భరోసా ఇస్తుందని నమ్మకం. అందుకనే పండగలు, పెళ్ళిళ్ళు, శుభకార్యాలు ఇలా ఏ సందర్భం వచ్చినా .. ఇంకా చెప్పాలంటే ఎప్పుడు డబ్బులు ఉంటే అప్పుడు.. ఏడాది పొడవునా బంగారాన్ని కొనుగోలు చేయడానికి ఆసక్తినిమ చూపిస్తూ ఉంటారు. అదే సమయంలో ప్రస్తుతం బంగారం, వెండిపై పెట్టుబడులను పెట్టడానికి ముదుపర్లు ఆసక్తిని చూపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బంగారం ధర ఆల్ టైం హైకి చేరుకొని పసిడి ప్రియులకు షాక్ ఇచ్చింది. అయితే అంతర్జాతీయ మార్కట్ లో డాలర్ బలపడడంతో నేడు బంగారం ధర స్వల్పంగా తగ్గింది. హైదరాబాద్ లో గురువారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,040 ఉండగా.. 24 క్యారెట్ల (మేలిమి బంగారం) 10 గ్రాముల బంగారం ధర రూ.96,050 లుగా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, పొద్దుటూరులలో కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ.





88,040గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,200 లుగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 88,040 వద్ద ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 96,050 వద్ద కొనసాగుతోంది. ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన కేరళ, కోల్ కతా, పూణే, బెంగళూరు లో కూడా కొనసాగుతున్నాయి. బంగారంతో పాటు వెండి కూడా మంచి ఆదరణ ఉంది. ఎటువంటి సందర్భం వచ్చినా బహుమతులుగా వెండి వస్తువులు ఇవ్వడానికి ఆసక్తిని చూపిస్తారు. అయితే గతంలో కంటే ఇప్పుడు వెండితో రకరకాల ఆభరణాలను తయారు చేస్తున్నారు. ఇవి నేడు ట్రెండీగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కిలో వెండి ధర ఒకానొక సమయంలో లక్ష దాటింది కూడా.. ఈ నేపథ్యంలో నేటి వెండి ధర ఎలా ఉన్నదో తెలుసుకుందాం.. దేశ వ్యాప్తంగా పసిడి బాటలో నడుస్తూ వెండి ధర స్వల్పంగా దిగి వచ్చింది. ఈ నేపథ్యంలో రోజు గురువారం కేజీ వెండి ధర రూ. 1,08,900లు ఉండగా.. ఇదే ధర కేరళ, చెన్నై లో కూడ ఉంది. అయితే దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,800 ఉంది. ఇదే ధర కోల్ కతా, బెంగళూరు లో కొనసాగుతోంది.

## రెడ్డమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే నల్లారి

**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 15:**
అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం గుర్రంకొండ మండలం చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మ తల్లి అమ్మవారి సేవలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొని అమ్మ వారికి గురువారం పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,కూటమి శ్రేణులు,నల్లారి అభి మానులు. ఎమ్మెల్యేకు ఘనంగాస్వాగతం పలికారు.ఆయన మాట్లాడుతూ సంతా నం లేని స్త్రీలు రెడ్డెమ్మ తల్లికి సాగిలపడి మూడు ఆదివారాలు గుడి ఆవరణలో ఉన్న కోనేట్లో స్నానం చేసి సంతాననివ్వ మని కోరుకుంటే తప్పకుండా సంతానం కలుగు తుందని భక్తులు విశ్వాసంగా నమ్ముతారని అన్నారు. ఇలా రెడ్డెమ్మ తల్లి దీవెనలతో సంతానం పొందిన వారు కుల, మత,వర్గ, భాషా భేదాలు లేకుండా వారి పిల్లలకు విధిగా పేరుకు ముందు రెడ్డి అనే పదం వచ్చేలా పిలుచుకుంటూ ఉంటారని అన్నారు.చెర్లోపల్లె రెడ్డమ్మ తల్లి అమ్మ వారికి నిష్టగా మొక్కులు తీర్చు కుంటే కోరుకున్న కోరికలు కల నెరవేరుతుందని, ప్రజల నమ్మకం.సంతాన లక్ష్మిగా పేరుగాం చిన రెడ్డమ్మ తల్లి అమ్మవారు ఆశీర్వదిస్తే ఎంతటి కష్టమైనా తొలగిపోతుందని ప్రజల నమ్మకం ఇలాంటి ఆసక్తి కలిగిన రెడ్డమ్మ తల్లి అమ్మవారికి నూతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా విగ్రహ పునప్రతిష్ట కార్యక్రమా న్ని నిర్వహించారు.అనంతరం ప్రత్యేక



పూజా కార్యక్రమంలో పాల్గొని రెడ్డెమ్మ తల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు. కూటమి కార్యకర్తలు ప్రజలు అభిమానులతో కలిసి శిలాఫలకాన్ని ప్రారంభించారు.

## ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టు ప్రకటన..
# విధ్వంసకర ఓపెనర్ రీ ఎంట్రీ

భారత మహిళల క్రికెట్ జట్టు ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఐదు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ తలపడనుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌తో వైట్‌బాల్ సిరీస్‌లకు భారత జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ గురువారం ప్రకటించింది. ఈ రెండు సిరీస్‌లలో భారత కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యహరించనున్నారు. అదేవిధంగా ఇంగ్లండ్ టూర్‌కు స్టార్ ప్లేయర్లు శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్ గాయాల కారణంగా దూరమయ్యారు. శ్రేయాంక చేతి వేలి గాయంతో బాధపడుతుండగా.. రేణుకా మోకాలి గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉంటుంది. దీంతో వీరిద్దరూ శ్రీలంక వేదికగా జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లోనూ భారత్ జట్టులో భాగం కాలేదు. మరోవైపు వన్డే జట్టు నుంచి కష్వీ గౌతమ్‌ను సెలక్టర్లు తప్పించారు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో గౌతమ్ ఆడే అవకాశం వచ్చినప్పటికి, పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఈ క్రమంలోనే ఆమెను సెలక్టర్లు పక్కన పెట్టారు.

**షెఫాలీ రీ ఎంట్రీ..**
ఇక భారత టీ20 జట్టులోకి స్టార్ ఓపెనర్ షెఫాలీ వర్మ రీ ఎంట్రీ ఇచ్చింది. డబ్ల్యూపీఎల్-2025లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున షెఫాలీ అద్భుతంగా రాణించడంతో సెలక్టర్లు తిరిగి పిలుపు నిచ్చారు. ఈ ఏడాది డబ్ల్యూపీఎల్ సీజన్‌లో షెఫాలీ 152.76 స్ట్రైక్ రేటుతో 304 పరుగులు చేసింది. ఆల్‌రౌండర్ స్నేహ్ రాణా సైతం టీ20 జట్టులోకి పునరాగమనం చేసింది. అదేవిధంగా వైఎస్ఆర్ జిల్లాకు చెందిన శ్రీచరణి వన్డే, టీ20 జట్టులో చోటు దక్కించుకుంది. ఇటీవలే శ్రీలంక పర్యటనతో అరంగేట్రం చేసిన శ్రీచరణి.. తన అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇక భారత జట్టు ఇంగ్లండ్ పర్యటన జూన్ 28 నుంచి ప్రారంభం కానుంది.



భారత టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా , హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చరణి, శుచి రణ్‌ఉపాధ్యాయ, కె అరుణ్‌జో ఉపాధ్యాయ్, కె అరుణ్‌జో ఉపాధ్యాయ్ ఉపాధ్యాయ్ సత్ఘరే భారత వన్డే జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యాస్తికా భాటియా , తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, స్నేహ రాణా, శ్రీ చరణి, కె అరుణ్ధా రెడ్డి, షుచి అమాన్‌ప్రీత్‌కౌర్ గౌడ్, సయాలీ సత్ఘరే

## టీమిండియాతో టెస్టు సిరీస్..
## ఇంగ్లండ్ క్రికెట్ మాస్టర్ ప్లాన్



టీమిండియాతో వచ్చే నెలలో ప్రారంభం కానున్న టెస్టు సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు అన్ని విధాల సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టు 'స్పెషల్ స్కిల్స్ కన్సల్టంట్' న్యూజిలాండ్ పేస్ దిగ్గజం టిమ్ సౌథీని ఇంగ్లండ్ క్రికెట్ నియమించింది. టిమ్ సౌథీ క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తన అపార అనుభవంతో ఇంగ్లండ్ క్రికెట్‌ను ముందుకు నడిపిస్తాడు అని ఈసీబీ ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా ఈ న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ జేమ్స్ ఆండర్సన్ స్థానాన్ని భర్తీ చేయనున్నాడు. ఇప్పటివరకు జేమ్స్ ఆండర్సన్ ఇంగ్లండ్ జట్టు ఫాస్ట్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా పనిచేశాడు. అయితే అతడు కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో లంకాషైర్ తరపున ఆడాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే సౌథీతో ఈసీబీ ఒప్పందం కుదుర్చుకుంది. ట్రెంట్‌బ్రిడ్జ్‌లో జింబాబ్వేతో జరగనున్న ఏకైక టెస్టుతో సౌథీ తన కొత్త ప్రయాణాన్ని ఆరంభించనున్నాడు. ఇప్పటికే ఇంగ్లండ్ క్యాంపులో చేరిన సౌథీ.. దగ్గరుండి ఆటగాళ్ల ప్రాక్టీస్‌ను పర్యవేక్షిస్తున్నాడు. కాగా గత డిసెంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు విడ్కోలు పలికిన సౌథీ.. భారత్‌పై మెరుగైన రికార్డును కలిగి ఉన్నాడు. అదేవిధంగా ఇంగ్లండ్ గడ్డపై ఆడిన అనుభవం కూడా ఉంది. ఈ ??క్రమంలోనే బ్రెండన్ మెక్‌కల్లమ్‌తో కూడిన కోచింగ్ బృందంలో సౌథీని ఈసీబీ చేర్చింది. సౌథీ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. వన్డేల్లో 221 వికెట్లు పడగొట్టిన సౌథీ..టెస్టుల్లో 391, టీ20ల్లో 164 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ డబ్ల్యూటీసీ సైకిల్ 2025-27లో సైకిల్‌లో భాగంగా జరగనుంది. జూన్ 20 నుంచి టీమిండియా- ఇంగ్లండ్ మధ్య ఈ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది.

## స్పోర్ట్స్

## శుబ్‌మన్ గిల్, పంత్ కాదు..
## అతడి టెస్టు కెప్టెన్ చేయండి: అశ్విన్



ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో భారత తదుపరి టెస్టు కెప్టెన్ ఎవరన్న చర్చ మొదలైంది. టెస్టు కెప్టెన్సీ రేసులో యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ ముందుంజలో ఉన్నాడు. కెప్టెన్‌గా గిల్ ఎంపిక దాదాపు ఖాయమైందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే టీమిండియా తదుపరి కెప్టెన్ గిల్ అన్న ఊహాగానాలపై భిన్నభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది మాజీలు సంతృప్తి వ్యక్తం చేస్తూంటే.. మరి కొంత మంది సీనియర్ ఆటగాడిని కెప్టెన్‌గా చేయాలని బీసీసీఐని సూచిస్తున్నారు. ఈ క్రమంలో టీమిండియా స్పిన్ దిగ్గజం రవిచంద్రన్ అశ్విన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను భారత కెప్టెన్‌గా ఎంపిక చేయాలని అశ్విన్ సూచించాడు..“ప్రస్తుత భారత జట్టులో రవీంద్ర జడేజా అత్యంత అనుభవజ్ఞుడైన ఆటగాడు. అతడిని కూడా కెప్టెన్సీ ఎంపికగా పరిగణించాలి. మీరు కొత్త ఆటగాడికి శిక్షణ ఇచ్చి తర్వాత కెప్టెన్‌గా చేయాలని భావిస్తుంటే.. సారథిగా మీకు జడేజా బెస్ట్ ఛాయిస్. జడేజా రెండేళ్ల పాటు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. జడ్డూకు డిప్యూటీగా మీరు ఎవరినైతే కెప్టెన్‌గా చేయాలనకుంటున్నారో వారిని నియమించండి. అప్పుడు అతడు మరింత రాటుదేలుతాడు. భారత జట్టుకు కెప్టెన్ కావడం ప్రతి ఆటగాడి కల. జడేజాకు అవకాశమిస్తే అతడు కచ్చితంగా స్వీకరిస్తాడని” అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో పేర్కొన్నాడు. అదేవిధంగా శుబ్‌మన్ గిల్‌పై కూడా అశూ ప్రశంసల వర్షం? కురిపించాడు. ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తుందని నేను ఆశిస్తున్నాను. గిల్ అక్కడ జట్టును గెలిపిస్తే.. కెప్టెన్‌గా పరిపక్వత సాధించినట్లు అవుతోంది. అయితే టెస్టుల్లో కెప్టెన్సీ అంత సలువు కాదు. ఒక కెప్టెన్‌గా ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో కూడా ఏమి జరుగుతుందో తెలుసుకోవాలని అశ్విన్ అన్నాడు.